క్లుప్తంగా

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు



సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

కోటబొమ్మాళి: అర్హులైన ప్రతి ఇంటికీ నిష్పక్ష పాతంగా సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ సూచించారు. మండలంలోని కిష్టుపురం పంచాయతీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంపై బుధవారం సమీక్ష చేపట్టారు. గ్రామంలోని సమస్యలు గుర్తించి జాబితా సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీధర్, సర్పంచ్‌లు బొడ్డు వెంకటరమణ, నూక సత్యరాజ్, బలగ సూర్యారావు, ఎంపీటీసీలు బొడ్డు చెంచు, బొడ్డు అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

'అందరి సహకారంతో పార్టీ అభివృద్ధి'



జగన్నాథరావును సన్మానిస్తున్న నాయకులు

మందస: అందరి సహకారంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని మేజరు పంచాయతీ మందస అధ్యక్షుడు సిందిరి జగన్నాథరావు అన్నారు. నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన ఆయనను పార్టీ నాయకులు బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలో పలు గ్రామాలున్నాయని, వీటన్నింటిలో పర్యటించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చెరుకుపల్లి యల్లమ్మ, లక్ష్మణమూర్తి, ఎంపీటీసీ కంచి బెహరా, దువ్వు గౌరమ్మ, సీనియర్ నాయకులు గిన్ని తిరుపతిరెడ్డి, శానాపతి కిషోర్‌కుమార్, డి.జగదీష్, భైరాగి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



ఏఎస్‌ఐ కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం: ఇటీవల మృతి చెందిన ఏఎస్‌ఐ డీవీ భాస్కర్‌రావు కుటుంబ సభ్యులకు పోలీసు రిలీఫ్ ఫండ్ నుంచి రూ.లక్ష ఆర్థిక సాయం పట్టణ పోలీసులు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో పట్టణ ఎస్‌ఐ కె.గోవిందరావు, జిల్లా పోలీసు అసోసియేషన్ సభ్యులు ఆర్.కృష్ణంనాయుడు, కె.భుజంగరావు, కె.అప్పన్న, హెచ్‌సీ రామారావు, కవిటి పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు లింగాలవలసలో 'ఫ్యామిలీ డాక్టర్'

టెక్కలి: మండలంలోని లింగాలవలస గ్రామంలో 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించనున్నట్లు కె.కొత్తూరు పీహెచ్‌సీ వైద్యురాలు గాయత్రి బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రతి ఇంటికీ నాణ్యమైన వైద్యం అందజేయాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమానికి రూపకల్పన చేసినట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, జెడ్పీటీసీ దువ్వాడ వాణి ఆధ్వర్యంలో ఉదయం 10:30 గంటలకు కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు.

ఉపాధి పనులు ప్రారంభం



ఉపాధి పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

వజ్రపుకొత్తూరు: మండలంలోని బెండి పంచాయతీ మహదేవిపురం గ్రామానికి చెందిన పోలినాయుడు చెరువులో ఉపాధి హామీ పనులను జిల్లా ప్రణాళికా సంఘం మాజీ అధ్యక్షుడు హనుమంతు వెంకటరావు దొర బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి పనులతో వలసలను అరికట్టడం జరుగుతోందన్నారు. ప్రతి ఒక్కరూ పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించాలనేది ప్రభుత్వ ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తమ్మినేని శ్రావణి, ఉప సర్పంచ్ తమ్మినాన రామ్మూర్తి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తమ్మినాన శాంతారావు, డి.పాపాయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం వెళ్లి పింఛన్ అందజేత

కవిటి: మండలంలోని కొత్తవరకకు చెందిన పింఛన్ లబ్ధిదారు ఎన్ని వెంకటేశం విశాఖపట్నంలోని మెడికవర్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నాడు. దీంతో అతనికి ఏప్రిల్ నెలకు సంబంధించిన పింఛన్‌ను గ్రామ వలంటీర్ బెండి భవానీ ఆస్పత్రికి వెళ్లి బుధవారం అందజేశారు. దీంతో వలంటీర్‌ను సర్పంచ్ సావిత్రి పురియా, వైఎస్సార్‌సీపీ నేత శ్యాంపురియా, శ్రీకాంత్ పురియాలు ప్రశంసించారు.

ఘనంగా జగ్జీవన్ రాం జయంతి

భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. సమతావాదిగా, సంఘ సంస్కర్తగా, దళిత జన బాంధవునిగా ఎన్నో సేవలందించారన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

– సాక్షి నెట్‌వర్క్



కవిటి: జగ్జీవన్‌రాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ కడియాల పద్మ తదితరులు



కాశీబుగ్గ: జగజ్జీవన్ రాం విగ్రహానికి పూలమాలలు వేస్తున్న బీజేపీ నాయకులు



కాశీబుగ్గ: నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ గిరిబాబు తదితరులు



పలాస: జగ్జీవన్‌రాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



టెక్కలి: జగ్జీవన్‌రాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి



టెక్కలి: నివాళులర్పిస్తున్న ఎంపీపీ ఆట్ల సరోజనమ్మ తదితరులు



కంచిలి: జగ్జీవన్‌రాం జయంతి వేడుకల్లో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు తదితరులు



సోంపేట: జగ్జీవన్ రాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ తదితరులు



కంచిలి: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు, సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి తదితరులు



మందస: ఎంపీడీవో కార్యాలయంలో నివాళులర్పిస్తున్న దృశ్యం



నందిగాం: చెరుకుపల్లిలో నివాళులర్పిస్తున్న దృశ్యం

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి



ఆసరా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ తదితరులు

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్
- ఘనంగా వైఎస్సార్ ఆసరా సంబరాలు

టెక్కలి: మహిళల ఆర్థికాభివృద్ధికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వైఎస్సార్ ఆసరా సంబరాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు ఆర్థిక సాధికారత సాధించేందుకు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అనేక మహిళా సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని తెలియజేశారు. అమ్మఒడి మొదలుకొని ఆసరా వరకు ప్రతీ సంక్షేమ పథకానికి మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని గుర్తు చేశారు. మండలంలో 1,317 స్వయం సహాయ సంఘాల్లోని 13,962 మంది సభ్యులకు రూ.9,72,98,501 కోట్ల ఆసరా చెక్కును అందజేశారు. అనంతరం సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దువ్వాడ వాణి, ఎంపీపీ ఆట్ల సరోజనమ్మ, సర్పంచ్ గొండేల సుజాత, వైస్ ఎంపీపీలు పి.రమేష్, ఎం.కిషోర్, ప్రత్యేక ఆహ్వానితుడు ఎస్.శంకర్, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, డీఎల్‌డీవో అలివేలు, ఎంపీడీవో ఉమాసుందరి, వైఎస్సార్ కాంతి పథం ఏసీ శ్రీరాములు, ఏపీఎం నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమావేశం



మాట్లాడుతున్న రామచంద్రరావు

టెక్కలి రూరల్: స్థానిక గోపినాథపురం వద్ద నున్న విశ్రాంత ఉద్యోగుల సమావేశ మందిరంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రోణంకి రామచంద్రరావు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు అవసరమైన పాన్, ఆధార్ కార్డుల లింకు, ఈకేవైసీ నమోదు, ఇన్‌కం ట్యాక్స్, లైఫ్ ట్యాక్స్, లైఫ్ సర్టిఫికెట్‌లు వంటి పనులు పూర్తి చేయాల్సి ఉందన్నారు. అలాగే ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగులకు బకాయిపడ్డ డీఏలపై చర్చించారు. తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి కె.ధనుంజయరావు, సంఘ గౌరవాధ్యక్షుడు మట్ట లక్ష్మీనారాయణ, విశ్రాంత ఉద్యోగులు కె.మోహన్‌రావు, రెయ్యి పున్నయ్య, ప్రధాన హరిశ్చంద్రరావు, బొడ్డ అయ్యబాబు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ తదితరులు

కంచిలి: మండలంలోని బెల్లుపడ గ్రామం నుంచి ఎక్కల మీదుగా కేసరపడ గ్రామం వరకు రూ.32.24 లక్షల ఏఐఐబీ నిధులతో తారు రోడ్డు నిర్మాణానికి జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ బుధవారం శంకుస్థాపన చేశారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, శరవేగంగా నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు. రోడ్ల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. అనంతరం ఎక్కల గ్రామంలో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, సర్పంచ్ రంగాల గాయత్రి, మండల పార్టీ నేత ఇప్పిలి కృష్ణారావు, రైతు సంఘం అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మిడి రామదాసు, జేసీఎస్ అధ్యక్షుడు కొణపల సురేష్, కేసరపడ, బెల్లుపడ సర్పంచ్‌లు కప్పల చంద్రమ్మ, అయిధం జయరాం, ఎంపీటీసీ సభ్యురాలు మెండ హేమావతి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సుస్థిరత కోసం రైతు సంఘాలు



రైతు సంఘం సభ్యులతో జన్నెల వరప్రసాద్

ఇచ్ఛాపురం రూరల్: రైతుల ఆర్థిక సుస్థిరత కోసమే రైతు సంఘాలను ఏర్పాటు చేయడం జరుగుతోందని నియోజకవర్గ రైతు సంఘం కన్వీనర్ జన్నెల వరప్రసాద్ అన్నారు. మండలంలోని కేసుపురం పంచాయతీలో రైతు సంఘాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభదాయకం చేసేందుకు, అవసరమైన సూచనలు అందజేసేందుకు సంఘం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు తిప్పన కూర్మారెడ్డి, సర్పంచ్ గుజ్జు ఢిల్లీరావు, కొప్పల మేమంత్, సుగ్గు ఛత్రపతి రెగ్గా, దక్కత విశ్వేశ్వర రెడ్డి, గిన్ని బాలరాజురెడ్డి, మంగి బాబూరావు, జోగల దిలీప్ యాదవ్, గానాల చిరంజీవి, గుజ్జు సత్యనారాయణ రెడ్డి, పిలక జగదీశ్‌రెడ్డి, పిట్ట పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యజ్ఞానికి శుభరాట



శుభరాట పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

కవిటి: సక్రమంగా వర్షాలు కురిసి, ప్రజలంతా సంతోషంతో ఆరోగ్యంగా ఉండాలని కాంక్షిస్తూ మండలంలోని కుసుంపురంలో చేపట్టనున్న 72 గంటల నిరంతర నిత్యాయనంద నామయజ్ఞం కార్యక్రమానికి బుధవారం శుభరాట వేశారు. గ్రామ సర్పంచ్ ఊర్మిళా బిసాయి, శివ బిసాయి దంపతులు, ఎంపీటీసీ కర్రి పద్మావతి, సత్యనారాయణ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మే 11, 12, 13 తేదీల్లో యజ్ఞం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు బత్తిని ధర్మారావు, బత్తిని కృష్ణారావు, సురేష్ బిసాయి, మార్కండేయ బిసాయి, సింధుల శ్రీనివాసరావు, నల్లాన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి



బోరు ప్రారంభిస్తున్న ఎంపీపీ నిమ్మన దాస్

సోంపేట: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. పట్టణంలోని హనుమాన్ గుడి వీధి, జుత్తవారి పేట వీధిలో ఇటీవల నిర్మాణం చేపట్టిన తాగునీటి బోర్లను బుధవారం ప్రారంభించారు. ప్రభుత్వం గ్రామాల్లో ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయడంతో పాటు, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తోందన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం తపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ నగిరి ప్రభావతి, ఉప సర్పంచ్ వెంకటరమణ, ఈవో వరలక్ష్మి, పాందర లోకనాథం, మల్లా యుగంధర్, దొండపాటి శ్రీను, తిరుపతి, నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సహకారంతోనే ఉత్సవాలు విజయవంతం



మాట్లాడుతున్న ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ ప్రజల సహకారంతోనే గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఉత్సవాలు విజయవంతం చేయగలమని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో విలేకరుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉత్సవాలను ఈనెల 17వ తేదీ నుంచి నెల రోజుల పాటు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సంబరాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు ఇప్పటికే 70 శాతం పూర్తి చేశామని తెలియజేశారు. ఉత్సవాలను సమర్థవంతంగా నిర్వహించడానికి సబ్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

పరామర్శ

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 3వ వార్డు జయరామచంద్రపురం గ్రామానికి చెందిన కిక్కర వసంతులు ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో కుమారుడు వైఎస్సార్‌సీపీ నాయకుడు కిక్కర ఆదినారాయణ కుటుంబాన్ని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు బుధవారం పరామర్శించారు. అనంతరం ఇటీవల మరణించిన చీడి మల్లేశ్వరరావు, డోకి భార్గవి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనారోగ్యంతో ఇంటి వద్దనే వైద్య సేవలు పొందుతున్న పలాస వాస్తవ్యుడు కింజరాపు ప్రకాష్‌ని కలిసి ధైర్యం చెప్పారు.

సంక్షేమ పథకాలను వివరించాలి

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు
- జగనన్నే మా భవిష్యత్‌పై దిశా నిర్దేశం



కాశీబుగ్గ: పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తదితరులు

కాశీబుగ్గ: ఈనెల 7వ తేదీ నుంచి ప్రారంభమవ్వనున్న జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధిని వివరించాలని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సూచించారు. పలాసలోని మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. రానున్న ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు హనుమంతు వెంకటరావు, పాలిన శ్రీనివాస్, మచ్చ ధనరాజ్, ఉంగ సాయికృష్ణ, మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బోర బుజ్జి, మున్సిపాలిటీ అధ్యక్షుడు సనపల సింహాచలం, మండల, మున్సిపల్ సచివాలయాల కన్వీనర్లు బడగల బాలచంద్రుడు, చింతాడ గణపతి, వడ్డీ కరుణాకర్, దువ్వాడ రవి, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ అందాల శేషగిరి, జిల్లా అగ్రికల్చర్ అడ్వైజర్ బోర్డ్ డైరెక్టర్ గొర్ల వేణుగోపాల్, వజ్రపుకొత్తూరు పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశ్వరరావు, మందస పీఏసీఎస్ అధ్యక్షుడు సూర్యారావు, బాలిగాం పీఏసీఎస్ అధ్యక్షుడు సోర్ర ఢిల్లీరావు, వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు మెంబర్ బత్తిని లక్ష్మణ్, ఏఎంసీ చైర్మన్ పీపీ సతీష్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, పలాస మండల అధ్యక్షుడు పైల వెంకటరావుపాల్గొన్నారు.

కంచిలి: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ సూచించారు. మండలంలోని డోలగోవిందపురం గ్రామ సచివాలయం పరిధిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంపై సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లకు బుధవారం దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల రైతు సంఘం అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మిడి రామదాసు, జేసీఎస్ అధ్యక్షుడు కొణపల సురేష్, సర్పంచ్ హృషికేశ్‌పాత్రో పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

నందిగాం: ఈనెల 7వ తేదీ నుంచి నిర్వహించనున్న జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌చార్జి జద్యాడ జయరాం కోరారు. ఈ మేరకు మండలంలోని హరిదాసుపురం, బెజ్జిపల్లి సచివాలయాల పరిధిలో కన్వీనర్లు, గృహ సారథులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. అందరూ సమన్వయంతో పనిచేసి పండగ వాతావరణంలో నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. అనంతరం కన్వీనర్లు, గృహ సారథులకు పార్టీ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో కింతల ధర్మారావు, కణితి నారాయణమూర్తి, కణితి రామచంద్రుడు, తమిరె బలరాం, శ్రీకాంత్, కణితి కేశవరావు, తమిరె ఫాల్గుణరావు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని మండపల్లి, బాలకృష్ణాపురం, కేదారిపురం, అరకభద్ర సచివాలయాల పరిధిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీఎస్ అధ్యక్షుడు ఆశి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ.. అందరి సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



టెక్కలి: మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రతి ఒక్కరికీ వివరించాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కోరారు. ఈనెల 7వ తేదీ నుంచి 20 వరకు నియోజకవర్గంలో నిర్వహించనున్న జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి సంబంధించి నియోజకవర్గస్థాయిలో బుధవారం టెక్కలిలో నాయకులు, కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ పాలనపై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం జగనన్నే మన భవిష్యత్ పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో టెక్కలి జెడ్పీటీసీ దువ్వాడ వాణి, ఎంపీపీ ఎ.సరోజనమ్మ, ఎం.కిషోర్, బి.మురళి, బి.నాగేశ్వరరావు, కె.సతీష్, కె.నారాయణమూర్తి, ఎస్.మోహన్‌తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు పిట్ట ఆనంద్, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, సర్పంచ్‌లు నీలాపు సారథిరెడ్డి, పిట్ట శశిరేఖ, ఎంపీటీసీ పిట్ట హేమలత, ఉప్పాడ రాజారెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు దక్కత నూకయ్యరెడ్డి, పార్టీ జనరల్ సెక్రటరీ చిట్టిబాబు, మాజీ సర్పంచ్ మోహన దాసు, తిప్పన నాగరాజురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కంచిలి: మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



నందిగాం: మాట్లాడుతున్న జద్యాడ జయరాం



ఇచ్ఛాపురం రూరల్: మాట్లాడుతున్న ఆశి పురుషోత్తంరెడ్డి